



VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 25 | గురువారం 25 జూన్, 2026 | పేజీలు : 8 | వెల : 2/-


## ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి బంపర్ గిఫ్ట్..

## ప్రీమియం లేకుండా రూ.1.2 కోట్ల ఉచిత బీమా!

- దాదాపు 10 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉచిత ప్రమాద బీమా పథకం
- అధికారికంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- గురువారం మధ్యాహ్నం రవీంద్రభారతిలో 14 బ్యాంకులతో ఒప్పందం
- ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.1.2 కోట్లు, విమాన ప్రమాదంలో మరణిస్తే రూ.2 కోట్ల వరకు పరిహారం
- కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక సిబ్బందికీ బీమా



జూన్ 24 వార్త సాక్ష్యం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలలో ఆర్థిక భద్రతను పెంపొందించే దిశగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో అద్భుతమైన సంక్షేమ పథకానికి శ్రీకారం చుట్టింది. లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఉద్దేశించిన సమగ్ర ఉచిత ప్రమాద బీమా పథకాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని - మిగతా2లో

## ఆ నలుగురివి మాయమాటలు..

## ప్రజలు నమ్మొద్దు: భట్టి విక్రమార్క



జూన్ 24 వార్త సాక్ష్యం

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. - మిగతా2లో

## ఇరాన్‌కు రండి.. ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..

జూన్ 24 వార్త సాక్ష్యం

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు - మిగతా2లో



## ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపాలని వాన్స్ ప్రతిపాదన.. ట్రంప్ ఏమన్నారంటే

- ఉక్రెయిన్‌లో భారత దళాలపై అమెరికాలో చర్చ
- జేడీ వాన్స్ భారత్ పేరును ప్రతిపాదించినట్లు వెల్లడి
- ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించినట్లు పుస్తకంలో ప్రస్తావన
- "భారతీయులు అలాంటి పని చేయరు" అని ట్రంప్ వ్యాఖ్య
- ఉక్రెయిన్ పై శాంతి చర్చలకే భారత్ మద్దతు



2

## కర్నూలు జిల్లా లో... జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభం






2

- రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బంగారు తవ్వకాలు ప్రారంభం
- జొన్నగిరిలో మైసూర్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు దేశంలోనే మొదటి స్థానం
- రాష్ట్రంలో బంగారు ప్రాజెక్టుగా కర్నూలు జిల్లా

## 'బాస్ స్కామ్'తో జాగ్రత్త...

## తెలంగాణ సైబర్ బ్యూరో హెచ్చరిక

జూన్ 24 వార్త సాక్ష్యం

రాష్ట్రంలో 'బాస్ స్కామ్' లేదా 'సీఈవో ఇంపర్సొనేషన్ ఫ్రాడ్' పేరుతో సరికొత్త సైబర్ మోసాలు పెరుగుతున్నాయని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ) హెచ్చరికలు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు, వ్యాపార యజమానులు, పౌరులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

- మిగతా2లో



## సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి భేటీ.



2

- అభివృద్ధి పనులు, నిధుల విడుదల పై చర్చ
- నియోజకవర్గ ప్రజలకు శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడమే ఆశయం

## ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న రాష్ట్రానికే ఆదర్శం....!

- రాష్ట్రంలో పలువురు ప్రముఖులతో భేటీ
- క్రీడాకారుల్లో ఉత్సాహం నింపడమే తమ జీవిత ఆశయం
- ఏపీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమినీ రవి నాయుడు
- వికలాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ సహాయ సంస్థ చైర్మన్ గడిపూడి నారాయణస్వామి తో పసిఫిల్ మున్న



2

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## ఇరాన్‌కు రండి.. ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..

ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారు. జులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్‌లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను ఇరాన్ ఆహ్వానిస్తోంది. కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు . ప్రధాని మోదీ స్వయంగా హాజరవుతారా లేదా భారత తరపున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## 'బాస్ స్కామ్'తో జాగ్రత్త... తెలంగాణ సైబర్ బ్యూరో హెచ్చరిక

ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ జారీ చేసిన సూచనల ప్రకారం, సైబర్ నేరగాళ్లు ఉన్నతాధికారులు, వ్యాపార యజమానులను లక్ష్యంగా చేసుకుని ఈ మోసాలకు పాల్పడుతున్నారని శిఖా గోయల్ తెలిపారు. అత్యవసర పనుల పేరుతో ఈమెయిల్, వాట్సాప్ ద్వారా మాల్‌వేర్ ఉన్న ఫైల్స్ పంపిస్తున్నారని వివరించారు. దేశవ్యాప్తంగా కేవలం 20 రోజుల వ్యవధిలోనే ఇలాంటి మోసాలకు సంబంధించి 300కు పైగా ఫిర్యాదులు నమోదయ్యాయని, ఇది పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని ఆమె పేర్కొన్నారు. మోసగాళ్లు ZIP/RAR ఫైల్స్‌ను అత్యవసర డాక్యుమెంట్లుగా పంపిస్తారని, వాటిని ఓపెన్ చేయగానే బాధితుల ఫోన్ లేదా కంప్యూటర్‌లో మాల్‌వేర్ ఇన్‌స్టాల్ అవుతుందని ఆమె వివరించారు. దీని ద్వారా వాట్సాప్ వెబ్ సెషన్‌లు, ఇతర సమాచారాన్ని దొంగిలించి, బాధితుల పైఅధికారిలా నటిస్తూ ఉద్యోగుల కు, ఆర్థిక వ్యవహారాలు చూసే సిబ్బందికి సందేశాలు పంపుతారు. అత్యవసరంగా డబ్బు బదిలీ చేయాలని లేదా రహస్య సమాచారం ఇవ్వాలని ఒత్తిడి చేస్తారు. అనుమానాస్పద ఫైల్స్, 'అత్యవసరంగా స్పందించాలి' వంటి సందేశాలను నమ్మవద్దని అధికారులు సూచిస్తున్నారు. డబ్బుకు సంబంధించిన అభ్యర్థనలు వస్తే, నేరుగా ఫోన్ చేసి నిర్ధారించుకోవాలి.

## కర్నూలు జిల్లా లో... జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ప్రారంభం





కరువు సీమలోని కర్నూలు జిల్లాలోబంగారు తవ్వకాలతో మైనింగ్ వ్యాపారం పెద్ద ఎత్తున కొనసాగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు బుధవారం కర్నూలు జిల్లాలోని జొన్నగిరి మండల కేంద్రంలో మైసూరు గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును ప్రారంభోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు ముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మంత్రివర్యులు టీజీ భరత్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా ఆహ్వానం పలికారు అనంతరం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి మైసూరు గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు అధికారులతో ముఖాముఖిగా చర్చించారు ముఖ్యమంత్రి రాకతో ఆ ప్రాంతమంతా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేసి రాయలసీమ ప్రాంతంలో జొన్నగిరి గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టును దేశంలోనే మొదటి స్థానం దక్కే విధంగా కూటమి నేతలు కృషి చేశారని తెలిపారు మైనింగ్ జరిగే ప్రాంతంలో భారీ వాహనాలు నడిపేలా సిమ్యు లెటర్ యంత్రాలపై మహిళలకు యువతకు శిక్షణ ఇచ్చే కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు ఖనిజంతో కూడిన మట్టినా తరలించే భారీ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ బహిరంగ సభలో మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతంలో రతనాల సీమగా కర్నూలు జిల్లా నిలిచిందని గుర్తు చేశారు రాష్ట్రంలో ఎంతో విలువైన పారిశ్రామిక ప్రాజెక్టులు ఉన్నాయని ఈ ప్రాజెక్టులకు పెట్టుబడిదారులు వస్తే రాయలసీమను పారిశ్రామిక హబ్ గా ఏర్పాటుచేసి చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని చెప్పారు కర్నూలు జిల్లాలో మొట్టమొదటిసారిగా దేశంలోనే జొన్నగిరి గోల్డ్ మైనింగ్ కేంద్రంగా నిలిచిందని తెలిపారు రాష్ట్రంలో విదేశాల నుంచి పారిశ్రామికవేత్తలు పెట్టుబడిదారులు అధిక సంఖ్యలో రావడంతో పరిశ్రమలకు కర్నూలు జిల్లా పెద్దపీటగా నిలుస్తుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాలోని మంత్రులు ఎమ్మెల్యేలు జిల్లా ఎస్పీ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు రేవంత్‌రెడ్డి బంపర్ గిఫ్ట్.. ప్రీమియం లేకుండా రూ.1.2 కోట్ల ఉచిత బీమా!

హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం 14 ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులతో అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేయనుంది. ఉద్యోగులపై కానీ, ప్రభుత్వ ఖజానాపై కానీ ఎలాంటి ప్రీమియం భారం పడకుండా కేవలం జీతాల ఖాతాలు ఉండే బ్యాంకర్ల భాగస్వామ్యంతోనే ఈ ఉచిత బీమాను అందించడం దేశ చరిత్రలోనే ఇది మొదటిసారి కావడం విశేషం. ఈ సరికొత్త బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక సిబ్బందితో కలిపి దాదాపు 10 లక్షల మంది లబ్ధి పొందనున్నారు. బ్యాంక్ ఖాతాల ద్వారా జీతాలు పొందే ప్రతి ఉద్యోగికి ఈ రక్షణ లభిస్తుంది. ఉద్యోగి జీతం పొందే బ్యాంకు నిబంధనలను బట్టి ప్రమాదవశాత్తు మరణిస్తే కనీసం రూ.60 లక్షల నుండి గరిష్టంగా రూ.1.2 కోట్ల వరకు వారి కుటుంబ సభ్యులకు పరిహారం అందుతుంది. ఒకవేళ విమాన ప్రమాదంలో మరణిస్తే ఈ పరిహారాన్ని రూ.2 కోట్లకు పెంచారు. గతంలో సింగరేణి కాలరీస్ కార్మికులకు పైలట్ ప్రాజెక్ట్‌గా ఈ విధానాన్ని అమలు చేయగా, అక్కడ దురదృష్టవశాత్తు మరణించిన సుమారు 45 మంది కార్మికుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందింది. ఈ పథకం విజయవంతం కావడంతో ప్రభుత్వం ఇప్పుడు దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన క్యాబినెట్ సమావేశంలోనే ఉద్యోగుల ప్రమాద బీమా పథకానికి ఆమోదం లభించింది. ఇప్పుడు పరిపాలనాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకుని ఇది కార్యరూపం దాల్చుతోంది. ఈ బీమాతో పాటు సహజ మరణం సంభవిస్తే (60 ఏళ్ల లోపు) రూ.10 లక్షల టర్మ్ లైఫ్ కవర్ కూడా ఉద్యోగులకు లభించనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని తెలంగాణ నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్‌జీవో)తో పాటు వివిధ ఉద్యోగ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. రవీంద్రభారతిలో జరిగే ప్రారంభోత్సవానికి ఉద్యోగులందరూ తమ గుర్తింపు కార్డులతో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, జులై మొదటి వారంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహించి ఉద్యోగులు, పెన్షనర్లకు క్యాష్‌లెస్ డిజిటల్ హెల్త్ కార్డ్‌లను (ఈహెచ్‌ఎస్) కూడా పంపిణీ చేయడానికి, కొత్త పీఆర్‌సీ అమలుపై దృష్టి పెట్టడానికి రేవంత్ సర్కార్ వేగంగా అడుగులు వేస్తోంది.

## ఆ నలుగురివి మాయమాటలు.. ప్రజలు నమ్మొద్దు: భట్టి విక్రమార్క

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

### రైతులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలం: తుమ్మల

రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

## ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపాలని వాన్స్ ప్రతిపాదన.. ట్రంప్ ఏమన్నారంటే

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు జరుగుతున్న చర్చల సమయంలో భారత సైన్యాన్ని శాంతి పరిరక్షక దళంగా పంపాలన్న ప్రతిపాదన ఓ దశలో అమెరికా అత్యున్నత స్థాయిలో చర్చకు వచ్చినట్లు తాజాగా వెలుగులోకి వచ్చింది. అయితే ఆ ఆలోచనను అధ్యక్షుడు ట్రంప్ వెంటనే పక్కన పెట్టినట్లు తాజాగా విడుదలైన ఓ పుస్తకం వెల్లడించింది. అమెరికా జర్నలిస్టులు మ్యాగీ హాబర్‌మన్, జోనాథన్ స్వాన్ రాసిన 'రెజీమ్ ఛేంజ్: ఇన్‌సైడ్ ది ఇంపీరియల్ ప్రెసిడెన్సీ ఆఫ్ డొనాల్డ్ ట్రంప్' పుస్తకంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కొన్నిరోజులకే వైట్‌హౌస్‌లో జరిగిన కీలక సమావేశంలో ఉక్రెయిన్ యుద్ధంపై చర్చ జరిగినట్లు పేర్కొన్నారు. ఆ సమావేశంలో అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆసక్తికరమైన సూచన చేసినట్లు పుస్తకం చెబుతోంది. ఉక్రెయిన్‌లో కాల్పుల విరమణ అమలైతే అక్కడ శాంతి పరిరక్షణ కోసం యూరప్‌కు వెలుపల ఉన్న దేశాల సైన్యాన్ని వినియోగించవచ్చా? అని ఆయన ప్రశ్నించినట్లు రచయితలు పేర్కొన్నారు. ఆ సందర్భంలో భారత్ పేరును కూడా ఆయన ప్రస్తావించినట్లు తెలిపారు. అయితే ఈ ప్రతిపాదనపై ట్రంప్ నవ్వుతూ స్పందించినట్లు పుస్తకంలో ఉంది. "భారతీయులు అలా చేయలేరు. అలాంటి వ్యవహారాల కోసం ఖర్చు పెట్టరు" అని ఆయన వ్యాఖ్యానించినట్లు రచయితలు పేర్కొన్నారు. అదే సమయంలో ప్రధాని మోదీతో తనకు ఉన్న స్నేహాన్ని కూడా ట్రంప్ ప్రస్తావించినట్లు పుస్తకం వెల్లడించింది. ఉక్రెయిన్ యుద్ధంపై భారత్ మొదటి నుంచీ ఒకే విధమైన వైఖరిని కొనసాగిస్తోంది. యుద్ధానికి బదులుగా చర్చల ద్వారానే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పదేపదే చెబుతోంది. 'ఇది యుద్ధాల యుగం కాదు' అని ప్రధాని మోదీ పలుమార్లు స్పష్టం చేశారు. అయితే ఉక్రెయిన్‌కు భారత సైన్యాన్ని పంపే అంశంపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ అధికారికంగా స్పందించలేదు. అయినా ఈ అంశం భారత్‌లో కూడా చర్చకు వచ్చింది. 2025 ఏప్రిల్‌లో కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ మాట్లాడుతూ కాల్పుల విరమణ అమలైతే పరిమిత స్థాయిలో శాంతి దళాలను పంపే అవకాశాన్ని పరిశీలించవచ్చని అభిప్రాయపడ్డారు. యూరప్ వెలుపల ఉన్న దేశాలు కూడా శాంతి పరిరక్షణలో పాత్ర పోషించవచ్చని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి పరిరక్షణ కార్యకలాపాల్లో భారత సైన్యానికి విశేష అనుభవం ఉంది. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో దక్షిణ సూడాన్, సోమాలియా, లెబనాన్ వంటి దేశాల్లో భారత బలగాలు గతంలో సేవలందించాయి. అయినప్పటికీ ఉక్రెయిన్ విషయంలో అలాంటి ప్రతిపాదన ఎప్పుడూ చర్చకు రాలేదు.

## ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్మ్ మున్న రాష్ట్రానికే ఆదర్శం....!



క్రీడాకారులకు ఉత్సాహాన్ని నింపుతూ జాతీయస్థాయిలో వివిధ రంగాల క్రీడల్లో పట్టుదలతో శిక్షణ ఇప్పించి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మైనార్టీ యువ నాయకుడిగా నియోజకవర్గ రాజకీయాలలో క్రియాశీలకంగా పని చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తనకున్న పరిచయాలతో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో జరిగే క్రీడలను రాష్ట్రస్థాయికి తెలిపే విధంగా ముందుకు వెళ్తున్న ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్న రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారని చెప్పవచ్చు బుధవారం విజయవాడలో పలు క్రీడా సమస్యలపై పలువురు ప్రముఖులతో ముఖ్య భేటీ అయ్యారు ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ అనిమిని రవి నాయుడు తో కలిసి నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో జరగబోయే పలు క్రీడల పై చర్చించినట్లు సమాచారం అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ, సహాయ సంస్థ చైర్మన్ గాడిపూటి నారాయణస్వామిని మర్యాదపూర్వకంగా పూల పుష్పాలతో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పసిఫిల్ మున్నా ప్రత్యేకంగా కలిశారు రాష్ట్ర వ్యాప్తంగా వయోవృద్ధులు వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం రాష్ట్ర వ్యాప్తంగా పలువురు ప్రముఖులతో ప్రత్యేక భేటీ కావడంతో పసిఫిల్ మున్నాకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది త్వరలోనే ఆత్మకూరు పట్టణంలో జరగబోయే క్రీడలకు రాష్ట్ర ప్రముఖులు హాజరవుతున్నట్లు ముఖ్యమైన సమాచారం

## సీఎం చంద్రబాబుతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి భేటీ.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మంగళవారం రాత్రి అమరావతి సచివాలయంలోని క్యాంప్ కార్యాలయం నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, నిధుల విడుదలతో పాటు శ్రీశైల, మహానంది క్షేత్రాల అభివృద్ధి, రహదారి విస్తరణ, చెంచు గూడెంలకు మౌలిక సదుపాయాలు కల్పన, సిద్దాపురం ఎత్తిపోతల పథకం, తెలుగుగంగ ప్రాజెక్ట్, కేసి కెనాల్ వంటి సాగునీటి ప్రాజెక్టుల అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ముఖ్యంగా శ్రీశైల భక్తులు, ప్రయాణికుల రద్దీ దృష్ట్యా దోర్నాల - ఆత్మకూరు జాతీయ రహదారి విస్తరణ చేపట్టాలని సీఎం చంద్రబాబు దృష్టికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తీసుకెళ్లారు. నియోజకవర్గం ప్రజలకు శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని లక్ష్యంతో నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అభివృద్ధి సంక్షేమంపై తమ వంతు కృషి చేస్తున్నారు.

# శ్రీశైలం పుణ్యక్షేత్రంలో చెంచుగిరిజనులకు ఉచిత స్పర్శదర్శనం





- శ్రీశైలం ఐ టి డి ఏ అధికారుల సహకారంతో చెంచులకు దర్శనం
- రాష్ట్రంలో పలు జిల్లాల పరిధిలో ఉన్న చెంచు గుడాల గిరిజనులకు ప్రతి నెలలో ఒక్కసారి అవకాశం
- శ్రీశైల దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసరావు

శ్రీశైలం జూన్ 24 వార్త సాక్ష్యం

ప్రతి నెలలో ఒక్కరోజు చెంచుగిరిజనులకు ప్రత్యేకంగా ఉచిత స్పర్శదర్శనం కల్పించే విధంగా ఆలయ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహక అధికారి ఎం.శ్రీనివాసరావు, బుధవారం శ్రీశైలం దేవస్థానంలో చెంచు గిరి గింజలతో కలిసి సంస్కృతిక కార్యక్రమాలు భక్తి పాటలతో మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవి ఆశీస్సులతో చెంచు గిరిజనులతో ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ గత డిసెంబరు నెలలో ముక్కోటి ఏకాదశి రోజు ఈ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతీ నెలలో చివరి బుధవారం రోజు చెంచు గిరిజన భక్తులక ఈ ఉచిత స్పర్శదర్శనాన్ని కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. స్థానిక చెంచుగూడెములతో పాటు నంద్యాల జిల్లా, మార్కాపురం జిల్లా, పల్నాడు జిల్లాల నుంచి, చెంచు భక్తులు స్పర్శదర్శనాన్ని చేసుకోవడం దర్శనానంతరం చెంచు భక్తులందరికీ దేవస్థాన అన్నపూర్ణా ప్రసాదవితరణ భవనంలో అన్నప్రసాదాలు ఏర్పాటు చేసి ఉదయం చెంచుగిరిజన భక్తులు సంప్రదాయబద్ధంగా తప్పెట వాయిద్యాలతో, చెంచు నృత్యాలతో దర్శనానికి ఆలయానికి చేరుకున్నారు ఉమారామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద సిబ్బంది పెద్ద ఎత్తున ఆహ్వానం పలకడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి సభ్యురాలు జి. గంగమ్మ ఆధ్వర్యంలో స్వామివారి ఉచిత స్పర్శదర్శనానికి చెంచుగిరిజన భక్తులను ఎంపిక చేయడంలో ఐ.టి.డి.ఏ ప్రాజెక్టు అధికారి సహకారాన్ని తీసుకోవడం తో చెంచు గిరిజనులు ఆలయానికి పెద్ద ఎత్తున చెరుకొని స్వామి అమ్మవార్ల దర్శన భాగ్యంతో ప్రత్యేక పూజలు నిర్వహించుకోవడం జరిగిందని ఆలయ కమిటీ అధికారులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఐ టి డి ఎ అధికారులు, శ్రీశైల దేవస్థానం ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీశైలం జూన్ 24 వార్త సాక్ష్యం

శ్రీశైలం దేవస్థానంలో బుధవారం నృత్యకళాంజలి, విజయవాడ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు ముందుగా ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు మూషికవాహన, నటరాజశబ్దం, ఓం నమశ్శివాయ, శివతాండవం తదితర గీతాలకు శర్వాణి, భవ్య, బన్విశ్రీ, వెంకటేశ్వర్లు, ఆకృతి నృత్యప్రదర్శన చేశారు. నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమాలు చేసే విధంగా ఆలయ అధికారులు భక్తులకు



సంస్కృతిక కార్యక్రమాలను చేపట్టేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటారు.

# మహిళల రక్షణ కోసమే శక్తి యాప్... అర్బన్ సీఐ ఓ.మహేశ్వర్ రెడ్డి

- బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం
- ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్లో శక్తి యాప్ పై విస్తృతంగా ప్రచారం
- శక్తి టీం హెడ్ కానిస్టేబుల్ షేక్ నూరు అహ్మద్

ఆత్మకూరు జూన్ 24 వార్త సాక్ష్యం

రాష్ట్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళల రక్షణకై శక్తి యాప్ విస్తృతంగా గ్రామీణ ప్రాంతాలు పట్టణాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ.మహేశ్వర్ రెడ్డి తెలిపారు బుధవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపీఎస్ ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజనల్ అధికారి ఆర్. రామాంజి నాయక్ ఆదేశాల మేరకు, ఆత్మకూరు " శక్తీ టీం " హెడ్ కానిస్టేబుల్ షేక్. నూర్ అహమ్మద్ మహిళా పోలీస్ సుప్రియ ఆధ్వర్యంలో ప్రతిరోజు గ్రామీణ ప్రాంతాలలో పట్టణాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు కళాశాలలు, ఉపాధి కూలీలు గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్యార్థినీ, విద్యార్థులకు " శక్తీ యాప్ " పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.

**ఆడపిల్లలు మహిళల రక్షణ**

కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన " శక్తి యాప్ " యొక్క ఉపయోగాలు విద్యార్థులకు తెలియజేశారు అత్యవసర పరిస్థితులలో శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 గురించి తెలుపుతూ, మహిళల రక్షణకై



ఏర్పాటు చేసిన పోక్సో చట్టం గురించి బాల్యవివాహాలు, చిన్న పిల్లలపై నేరాలు జరగకుండా ఆపుటకు 1098 ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. 18 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయకూడదని అట్లా ఎవరయినా చేస్తునట్లయితే 112 కు గానీ, 1098 కి ఫోన్ చేసి చెప్పాలని చెప్పారు. ఉమన్ వెల్ఫేర్ 181, ఎమర్జెన్సీ కాల్ 112, 100 కి ఫోన్ చేయవలెనని, సైబర్ క్రైమ్ జరిగినచో టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి ఫోన్ చేయవలెనని, ఫేక్ కాల్స్,ఏపీకే ఫైల్స్ లాంటివి ఏదన్నా మీ పేరెంట్స్ వాట్స్ అప్ లకు ఎవరైనా పంపితే వాటిని ఓపెన్ చేయొద్దు అని చెప్పారు సైబర్ నేరాల పట్ల ప్రమాదంగా ఉండి తల్లిదండ్రుల ఆశయాల కోసం కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థినీలకు సిఐ మహేశ్వర్ రెడ్డి వివరించారు ఈ కార్యక్రమంలో శక్తి టీం పోలీస్ సిబ్బంది స్పెషల్ పార్టీ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఉపాధి పని కల్పించి, కూలీలను ఆదుకోవాలి

- ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

ఆత్మకూరు జూన్ 24 వార్త సాక్ష్యం

గ్రామాలలో ఉపాధి పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ నాయక్, సిఐటియు జిల్లా అధ్యక్షులు యేసు రత్నంలు అన్నారు. బుధవారం మండలంలో కురుకుంద, వడ్లరాంపురం, కరివేన, నల్లకాలువ, బాపనంతాపురం, కొత్త రామాపురం, అమలాపురం ఎస్ ఎన్ తాండ, ఎస్ఆర్ పేట గ్రామాలలో తక్షణమే ఉపాధి పని కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సాములు అధ్యక్షతన ఎంపీడీవో కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం పడకపోవడంతో గ్రామాల్లో పొలం పనులు లేక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేదలకు పొట్ట నింపే దేశంలో ఒక పథకం, ఆ పథకాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదల పొట్ట కొట్టే చట్టం తెచ్చింది, దాని పేరే వి బి, జీ రామ్ జీ దీనివల్ల కార్పొరేట్లకు గ్రామీణ రాజకీయ నాయకులకి జేబులు నింపే పథకం, పేదలకు మరింత పేదలుగా మార్చడానికి ఈ చట్టం తెచ్చారు. కావున జులై ఒకటో తారీకు నుండి జిల్లా వ్యాప్తంగా కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, పాత చట్టాన్ని కొనసాగించాలని గ్రామీణ శ్రామికులు, కార్మికులు, రైతులు, మేధావులు



ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం మండల కమిటీ సభ్యులు వి లింగస్వామి, దీనుడు, రాము నాయక్, మౌలాలి నాయక్, వెంకటసుబ్బయ్య, లింగమూర్తి, రాజు, సంజీవ, దొరస్వామి, పెద్ద చెన్నయ్య, కరివేన రమేష్ యాదవ్, శేషన్న తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జిల్లాకు చెందిన భక్తాదులు శ్రీశైలానికి అన్నదాన విరాళం




శ్రీశైలం జూన్ 24 వార్త సాక్ష్యం

కృష్ణా జిల్లాకి చెందిన తోట,మల్లికార్జునరావు, కుటుంబ సభ్యులు బుధవారం శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ప్రతిరోజు జరిగే అన్నప్రసాద వితరణ పథకానికి విరాళం రూ. 1,00,116/-లను అందజేశారు.. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు కె. శివప్రసాదుకు అందజేశారు. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేశారు ఈ సందర్భంగా మల్లికార్జున కుటుంబ సభ్యులు మాట్లాడుతూ శ్రీశైలం పుణ్యక్షేత్రంలో దేశవ్యాప్తంగా మల్లికార్జున స్వామి భ్రమరాంబికా దేవి ఆశీస్సుల కోసం పెద్ద ఎత్తున తరలి వస్తుంటారని గుర్తు చేశారు ఆలయ పరిధిలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమానికి తోచినంత విరాళం అందించడం ఆ దేవుడిచ్చిన వరం అని మల్లికార్జున కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# సాక్షి గణపతి స్వామికి విశేష అభిషేకం

శ్రీశైలం జూన్ 24 వార్త సాక్ష్యం



శ్రీశైలంలో వెలిసిన సాక్షి గణపతి స్వామివారికి విశేష పూజలు అందించేందుకు ఆలయ పురోహితులు ప్రత్యేక చొరవ తీసుకొని భక్తాదులకు ప్రత్యేక దర్శన భాగ్యాన్ని కల్పించారు లోక కల్యాణం కోసం దేవస్థానం ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి ఉదయం సాక్షి గణపతి స్వామికి విశేష అభిషేకాన్ని నిర్వహించారు. ప్రతి బుధవారం, సంకటహర చవితి రోజులలో పౌర్ణమి రోజులలో సాక్షిగణపతి స్వామికి ఈ విశేషఅభిషేకం పూజాదికాలు దేవస్థానం సేవగా సర్కారిసేవగా నిర్వహించారు సాక్షి గణపతి స్వామి వారికి పంచామృతాలతోనూ, పలుఫలో దకాలతోనూ, హరిద్రోదకం, గంధోదకం, పుష్పోదకం, కలశోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించి. స్వామివారికి విశేషపుష్పార్చన, నివేదన కార్య క్రమాలు చేపట్టారు. వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఈ గణపతి అభిషేకం వలన అనుకున్న పనులలో ఆటంకాలు తొలగి విజయం లభిస్తుందని చెప్పబడుతోంది. అలాగే కోరిన భక్తుల కోరికలు నెరవేరుతాయని, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలుగుతాయని, ముఖ్యంగా విద్యార్థులలో ఆలోచనా శక్తి పెరిగి విద్య బాగా వస్తుందనే భక్తుల నమ్మకం శ్రీశైల క్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. భక్తులు శ్రీశైల మహాక్షేత్రాన్ని సందర్శించినట్లుగా కైలాసంలో పరమేశ్వరుని వద్ద ఈ స్వామి సాక్ష్యం చెబుతాడని ప్రసిద్ధి. అందుకే ఈ స్వామి సాక్షి గణపతిగా పేరు పొందారు చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తున్నట్లుగా దర్శనమిస్తాడు. సాక్షి గణపతి ఆశీస్సుల కోసం భక్తులకు ప్రత్యేక దర్శన భాగ్యం కల్పిస్తున్నారు.

# శ్రీశైలంలో వీరభద్రస్వామికి విశేష పూజలు



శ్రీశైలం జూన్ 24 వార్త సాక్ష్యం

ఆలయ ప్రాంగణంలో వీరభద్రస్వామికి విశేషపూజలు నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణంలో మల్లికార్జునస్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు. శిల్పశాస్త్ర పరిభాషలో ఈ స్వామికి అఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది. స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు. ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.బుధవారం శ్రీశైల దేవస్థానం అధికారుల ఆదేశాలతో ఆలయ వేద పండితుల మధ్య పురోహితులతో ప్రదోషకాలంలో విశేషఅభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజవల లోకశాంతి, దుర్భిక్షనివారణ, భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ధి ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించారు. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ, పలురకాల ఫలోదకాలతోనూ, గంధోదకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, హరిద్రోదకంతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం చేశారు. ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనతో పూజలు చేశారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 25 జూన్, 2026

# బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా ఆర్థికాభివృద్ధికి పాటుపడాలి

-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
-2026-27లో పంట రుణాల పంపిణీ లక్ష్యాలను 100 శాతం సాధించాలి..
-విద్యా రుణాలపై విద్యార్థులకు మరింత అవగాహన కల్పించాలి..
-మహిళా సంఘాల ఎన్‌పీఏల తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలి..



వార్త సాక్ష్యం జూన్ 24 ఖమ్మం

బ్యాంకు రుణాల పంపిణీ ద్వారా జిల్లా ఆర్థికాభివృద్ధికి మరింత పాటుపడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నిర్వహించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డీఎల్ఆర్సీ) సమావేశంలో బ్యాంకుల 2025-26 ఆర్థిక సంవత్సర పని తీరును సమీక్షించి, 2026-27 సంవత్సరానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళికను విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రాధాన్యత రంగాల రుణాల (Priority Sector Lending) విభాగంలో నిర్దేశించుకున్న రూ.11,635.78 కోట్ల లక్ష్యానికి గాను, రూ.12,551.44 కోట్లు అందించి, 107.87 శాతం నమోదు చేసినందుకు జిల్లా బ్యాంకింగ్ రంగాన్ని ప్రత్యేకంగా అభినందించారు. వ్యవసాయ రుణాలు పంపిణీలో జిల్లా బ్యాంకులు ముందంజలో ఉన్నాయని, వ్యవసాయ రంగానికి కేటాయించిన రూ.8378.18 కోట్ల లక్ష్యానికి గాను రూ.9841.64 కోట్లు రుణాల రూపంలో అందించి, 117.47 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ఇందులో వ్యవసాయ రంగంలో పంట రుణాల పంపిణీ లక్ష్యం రూ.4,487.89 కోట్లు కాగా, రూ.4,008.20 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయ టర్మ్ లోన్ల పంపిణీలో 134.82 శాతం ప్రగతి నమోదైందన్నారు. ఎంఎస్ఎంఈ రంగంలో రూ.2,968 కోట్ల లక్ష్యానికి గాను రూ.2,293 కోట్ల రుణాలు పంపిణీ చేసి 77.25 శాతం లక్ష్య సాధన జరిగినట్లు తెలిపారు. విద్యా రుణాల విషయంలో రూ.96.98 కోట్ల లక్ష్యానికి కేవలం రూ.28 కోట్లు మాత్రమే పంపిణీ కావడం గమనార్హమన్నారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న వివిధ విద్యా రుణాలపై విస్తృత అవగాహన కల్పించి, రాబోయే ఆర్థిక సంవత్సరంలో మరింత మంది విద్యార్థులు విద్యా రుణాలను వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గృహ రుణాల పంపిణీలో 238 శాతం లక్ష్య సాధన నమోదైందని, జిల్లాలో ప్రస్తుతం 232 బ్యాంకు శాఖలు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో స్వయం ఉపాధి ప్రోత్సాహంలో భాగంగా ముద్ర పథకం క్రింద రూ.536 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (PMEGP) కింద రూ.13.17 కోట్ల వ్యయంతో 271 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 2,981 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల అభివృద్ధి పథకం (పీఎంఎఫ్ఎంఈ) క్రింద 65 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద 1,554 దరఖాస్తులకు బ్యాంకులు ఆమోదం తెలపగా, 1524 మందికి రూ.12.43 కోట్ల రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా జిల్లాలోని 9,599 స్వయం సహాయక సంఘాలకు రూ.891.67 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించినట్లు తెలిపారు. అయితే 1,036 సంఘాలకు సంబంధించిన రూ.25.56 కోట్ల ఎన్‌పీఏలు ఆరు నెలలకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటి తగ్గింపుపై ప్రత్యేక దృష్టి సారించాలని బ్యాంకర్లకు సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 1,070 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఎస్సీ అభివృద్ధి శాఖకు సంబంధించి 171 యూనిట్లు గ్రౌండింగ్ దశలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్ యశ్వంత్ సాయి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ప్రవీణ్, ఎస్సీ అభివృద్ధి అధికారి మహమ్మద్ ముజాహిద్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖమ్మం ఎల్డిఎం రవి ప్రసాద్, ఇతర బ్యాంక్ అధికారులు, ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బైర్లుటి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

ఆత్మకూరు జూన్ 24 వార్త సాక్ష్యం



మండల పరిధిలోని బైర్లూటి చెంచుగూడెంలో బుధవారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ పవన్ కుమార్ నిర్వహించారు ముందుగా విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు ఈ సందర్భంగా బైర్లూటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ వ్యాది లక్షణాలు, నివారణ చర్యలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డా. హర్ష తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా, సూపర్వైజర్ భ్రమరాంబ,సి హెచ్ ఓ దీపికా, ఫీడర్ అంబులెన్స్ రాంబాబు ప్రధానోపాధ్యాలు హసీనా, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహకల్ప కింద 407 గృహాలు మంజూరు

- అర్హులైన లబ్ధిదారుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి
- సిపిఐ పార్టీ జిల్లా నాయకుడు పిక్కిలి వెంకటేశ్వర్లు

నందికొట్కూరు జూన్ 24 వార్త సాక్ష్యం



నందికొట్కూరు మున్సిపల్ పట్టణ ప్రజలకు,మంజూరైన లబ్ధిదారులకు తక్షణమే బిల్లులు మంజూరు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా (కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం పట్టణంలో సిపిఐ (ఎంఎల్)లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో, నందికొట్కూరు మున్సిపాలిటీ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాకు. లింగాల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు ధర్నా అనంతరం ఏ ఈ వర్క్ ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు ,మండల కార్యదర్శి కాటేపోగు, స్వమన్న మాట్లాడుతూ, నందికొట్కూరు మున్సిపాలిటీ పట్టణంలో గత ఐదు మాసాల కిందట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని వారికి గృహాల మంజూరు కొరకు ,రెండు లక్షల, 50 వేల రూపాయలు, ఒక్కొక్క లబ్ధిదారునికి మంజూరు చేసిందని, ఇప్పటికీ 130 మందికి మాత్రమే బిల్లు మంజూరు చేశారని మిగతా 277 మందికి ఇంతవరకు మొదటి బేస్ మట్టం బిల్లు కూడా పడలేదని ఇప్పటికే లబ్ధిదారులు మున్సిపల్ పట్టణంలో అన్ని వార్డులో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నీలి షికారి వాసులు,ఓసి లో ఉన్నటువంటి పేదలు అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పాదులు బేస్ మట్టం తీసుకున్న పొజిషన్ సర్టిఫికెట్ లేదనే కారణంతో బిల్లులో మంజూరు చేయలేదన్నారు అనేక పర్యాయాలు తాసిల్దార్ కార్యాలయం ముందు గృహ లబ్ధిదారులు సిపిఐ ఎంఎల్ లిబారేషన్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ గారికి జిల్లా కలెక్టర్ గారికి. వినతి పత్రాలు ఇచ్చిన లబ్ధిదారులకు మోక్షం లేదన్నారు దీనివలన తెచ్చుకున్న ప్రైవేటు అప్పులతో భారమై లబ్ధిదారులు ఉన్న ఇంటినీ కూల్చి అద్దె ఇల్లు కాపురం ఉన్నారని ఒకపక్క ఇంటి అద్దెలు మరోపక్క ఆర్థికంగా రెండు లక్షల 50 వేల రూపాయలు లబ్ధిదారులు నష్టపోయే ప్రమాదం ఉందని అందువలన జిల్లా కలెక్టర్ గారు హౌసింగ్ పీడీ గారు స్పందించి ఆర్డీవో గారితో మాట్లాడి నిరుపేదలందరికీ పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాటేపోగు సోమన్న లింగాల శ్రీనివాసులు,వడ్డే శ్రీరాములు వి సుధాకర్, వి, ప్రసాద్, లబ్ధిదారులు లింగాల లక్ష్మీదేవి చిట్టెమ్మ రజియాబి చెన్నయ్య రాజేషు సూరి తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధపల్లె మాజీ సర్పంచ్ మృతి పై.. సిపిఐ పార్టీ సంతాపం

- గ్రామ ప్రజల సేవలో మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి మృతి బాధాకరం
- సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్

ఆత్మకూరు జూన్ 24 వార్త సాక్ష్యం



మండల పరిధిలోని సిద్ధపల్లి మాజీ గ్రామ సర్పంచ్ సింగారెడ్డి ఎల్లారెడ్డి మృతి పై బుధవారం సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి ప్రతాప్ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి భౌతికాయానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా సిపిఐ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో సేవా దృక్పథంతో రాజకీయంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నో సేవలందించి గ్రామ నాయకులకు ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు ముఖ్యంగా గ్రామ సర్పంచ్ గా ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా ముందున్న నాయకుడు సింగారెడ్డి ఎల్లారెడ్డి అని అన్నారు ఇలాంటి సేవకుని కోల్పోవడం చాలా బాధాకరమైన విషయం అని తెలియజేశారు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ఎల్లారెడ్డి సేవల్ని స్మరించుకుంటూ ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు. వీరి వెంట వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, పుస్తెల మోజేష్, అన్వర్ భాష పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రక్షాళన పై ఆందోళన వద్దు





- బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా
- పట్టణంలో విస్తృతంగా పర్యటన
- కేంద్ర ప్రభుత్వ ఎస్ఐఆర్ కార్యక్రమంపై ఓటర్లకు అవగాహన

ఆత్మకూరు జూన్ 24 వార్త సాక్ష్యం

కేంద్ర ఎన్నికల సంఘం దేశ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర పునర్వ్యవస్థీకరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - సర్ ) కార్యక్రమం పై ఓటర్లు ఎవరూ ఎలాంటి ఆందోళన, చెందాల్సిన అవసరం లేదని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా స్పష్టం చేశారు.సర్ కార్యక్రమం అవగాహనలో భాగంగా బుధవారం పట్టణంలో శ్రీశైలం నియోజక వర్గ బీజేపీ శ్రేణులు,బూత్ స్థాయి ప్రతినిధులతో బిఎల్ ఏ.ల తో కలసి 51, 52, 53, 54, 55, 56, 57, 58 ఆమె బూతులలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఓటర్లను ప్రత్యక్షంగా కలుస్తూ, కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వ ఆశయాన్ని వారికి క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా మోమిన్ షబానా మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు బి ఎల్ ఓ, ఇంటింటికీ తిరిగి చేస్తున్న ఈ సర్వే కేవలం ఒకే వ్యక్తికి రెండు, మూడు చోట్ల ఉన్న డబుల్ ఓటింగ్‌ను, అలాగే మరణించిన వ్యక్తుల పేరిట ఉన్న ఓట్లను గుర్తించి, నిబంధనల ప్రకారం వాటిని మాత్రమే తొలగించేందుకు ఉద్దేశించినదని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరును జాబితా నుండి తొలగించే ప్రసక్తే లేదని ఆమె ఓటర్లకు భరోసా ఇచ్చారు. ఈ ప్రక్రియపై ప్రజల్లో ఎలాంటి అపోహలు ఉన్నా, ఏవైనా సందేహాలు తలెత్తినా నేరుగా తనను సంప్రదించవచ్చని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటూ ఎంతో విలువైనదని, పారదర్శకమైన ఓటర్ల జాబితా రూపకల్పనకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని ఆమె పేర్కొన్నారు. దేశవ్యాప్త సమగ్ర ఓటర్ల ప్రక్షాళన కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం చేపట్టిందని గుర్తుచేశారు. ఈ రెండు దశాబ్దాల కాలంలో ఉపాధి, విద్య రీత్యా ప్రజల వలసలు పెరగడం, మరణించిన వారి వివరాలు సకాలంలో నైపుణ్యంతో తొలగించకపోవడం వల్ల ఓటర్ల జాబితాలో అనేక తప్పులు దొర్లాయని వివరించారు. ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు, ఒకరికే ఓటు - ఒకే చోట ఓటు అనే సూత్రాన్ని అమలు చేయడానికే కేంద్ర ప్రభుత్వం ఈ బృహత్తర ప్రతిపాదనను ముందుకు తెచ్చిందని స్పష్టం చేశారు. పట్టణంలో పర్యటన లో మోమిన్ షబానా చూపిన చొరవ, ఓటర్లతో మమేకమైన తీరు స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది. సుప్రీంకోర్టు సైతం ఈ సార్ ప్రక్రియను రాజ్యాంగబద్ధమైనదని, ఉచిత మరియు నిష్పక్షపాత ఎన్నికలకు అత్యంత అవసరమని సమర్థించిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో సామాన్య ఓటర్లలో ఉన్న భయాలను తొలగించేందుకు ఆమె స్వయంగా రంగంలోకి దిగడం అభినందనీయ మని స్థానిక విశ్లేషకులు కొనియాడారు వీరి వెంట సచివాలయ సిబ్బంది, బి ఎల్ ఏ.బి ఎల్ ఓలు, తదితరులు పాల్గొన్నారు.

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**-మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి**
**-విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ**




వార్త సాక్ష్యం జూన్ 24 మహబూబ్ నగర్ :
మాదకద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా బుధవారం మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంవీఎస్ కళాశాలలో మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ ముఖ్య అతిథిగా, డిఎల్ఎస్ఏ సెక్రటరీ ఇందిరా విశిష్ట అతిథిగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ మాట్లాడుతూ, యువత దేశ భవిష్యత్తు అని, అలాంటి యువత మాదకద్రవ్యాల బారిన పడితే వారి భవిష్యత్తుతో పాటు కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని, చదువును, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తాయని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాలపై దృష్టి సారించాలని సూచించారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. డిఎల్ఎస్ఏ సెక్రటరీ ఇందిరా మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం చట్టరీత్యా నేరమని, ఇది వ్యక్తిగత జీవితానికే కాక సమాజానికి కూడా హానికరమని అన్నారు. యువత సరైన దిశలో ముందుకు సాగేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు మరియు సమాజం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అధికారులు మరియు విద్యార్థులు "Anti-Drug Soldier" గా సందేశాత్మక ఫోటోలు దిగుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ఇటువంటి కార్యక్రమాలు యువతలో అవగాహన పెంపొందిం చడంలో కీలక పాత్ర పోషిస్తాయని అధికారులు తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించడంతో పాటు అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ అధికారి జరీనా, డీఎస్పీ వెంకటేశ్వర్లు, రూరల్ సీఐ గాంధీ నాయక్, కళాశాల ప్రిన్సిపల్, రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, ఇతర పోలీసు సిబ్బంది, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విపత్కర సమయాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలబడాలి

**-జిల్లా పోలీస్ శాఖ తరఫున డిడిఆర్ ఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటాయి.**
**-రాబోయే భారీ వర్షాల దృష్ట్యా డిడిఆర్ ఎఫ్ ,అగ్నిమాపక శాఖల శిక్షణ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన...**
**-జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



వార్త సాక్ష్యం జూన్ 24 ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తుమ్మల చెరువు వద్ద జరుగుతున్న డిడిఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖల శిక్షణ కార్యక్రమాన్ని ఎస్పీ రోహిత్ రాజు బుధవారం నాడు సందర్శించారు. ?శిక్షణా శిబిరాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి అందుతున్న శిక్షణ తీరును పర్యవేక్షించారు. విపత్తుల సమయంలో ప్రజలను రక్షించడంలో, అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడంలో డిడిఆర్ఎఫ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. శిక్షణను మరింత సమర్థవంతంగా నిర్వహిం చేందుకు, సిబ్బంది నైపుణ్యాలను మెరుగుపరుచుకునేందుకు అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. రాబోయే వర్షాల దృష్ట్యా సంభవించే వరదలలో ప్రమాదవశాత్తు చిక్కుకున్న భాదితులను రక్షించడానికి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డీడిఆర్ఎఫ్ బృందాలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వీలుగా అన్ని శాఖలతో సమన్వయం పాటిస్తూ ముందుకెళు తున్నామని తెలిపారు. జిల్లాలోని ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి ప్రత్యేకంగా శిక్షణను పొందిన డిడిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ముఖ్యంగా గోదావరి నది వరదలు సంభవించినప్పుడు నదీ పరివాహక ప్రాంతాలలో నివసించే లోతట్టు ప్రాంత ప్రజలను సంరక్షించడానికి ఈ బృందాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. రెస్క్యూ సమయంలో అవసరమయ్యే లైవ్ జాకెట్స్,లైఫ్ బాయ్ రింగ్స్, బోట్లు,రోప్స్ మరియు ఇతర సామాగ్రి మొత్తాన్ని శిక్షణ పొందుతున్న బృందాలకు సమకూర్చడం జరిగిందని తెలియజేశారు. విపత్కర సమయాల్లో డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీస్ వారి సేవలను వినియోగించుకోవాలని తెలియజేసారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి, అశ్వాపురం సిఐ ఎల్లయ్య, ఆపరేషన్ ఆర్ఐ బి. రవి, ఎస్ఐ రాజేష్, పోలీస్ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, డిడిఆర్ఎఫ్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్యాపేటలో అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్,సీసీటీవీ వ్యవస్థ ప్రారంభం





**-బస్టాండ్,ఖమ్మం క్రాస్‌రోడ్ జంక్షన్లలో ట్రాఫిక్ సిగ్నల్స్**
**-9 కీలక కూడళ్లలో 20 ఆటోమేటిక్ సీసీటీవీ కెమెరాల ఏర్పాటు**
**-మున్సిపల్ చైర్‌పర్సన్ తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్,ఎస్పీ**

వార్త సాక్ష్యం జూన్ 24 సూర్యాపేట:
జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్, ఆటోమేటిక్ సీసీటీవీ కెమెరాల వ్యవస్థను బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్,జిల్లా ఎస్పీ కె.నరసింహ,మున్సిపల్ చైర్‌పర్సన్ నివేదితతో కలిసి ఖమ్మం క్రాస్‌రోడ్ వద్ద జరిగిన కార్యక్రమంలో ప్రారంభించారు. మొదటి విడతలో బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం క్రాస్‌రోడ్ జంక్షన్లలో ఆధునిక ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయగా, పట్టణంలోని 9 కీలక కూడళ్లలో 20 ఆటోమేటిక్ సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (ఏఎన్పీఆర్) సాంకేతికతతో పనిచేస్తూ ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను గుర్తించి ఇ-చలానాలు జారీ చేసే విధంగా రూపొందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ పట్టణంలో పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించేందుకు ఈ వ్యవస్థను అందు బాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ. ట్రాఫిక్ నియంత్రణతో పాటు నేరాల నియంత్రణలో కూడా సీసీటీవీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. హెల్మెట్ లేకుండా ప్రయాణి ంచడం, రాంగ్‌రూట్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ఉల్లంఘనలను కెమెరాల ద్వారా గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ నివేదిత, వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, మున్సిపల్ కమిషనర్ హనుమం తరెడ్డి, పట్టణ సీఐ వెంకటయ్య,ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ప్రజాప్రతినిధులు, మున్సిపల్, పోలీసు శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మొహర్రం పండుగకు ఏర్పాట్లు చేయాలి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**




వార్త సాక్ష్యం జూన్ 24 కరీంనగర్ :
మొహర్రం పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కునేందుకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మొహర్రం పండుగ ఏర్పాట్లు, నిర్వహణపై వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొహర్రం పర్వదిన ఏర్పాట్లు, నిర్వహణపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొహర్రం సందర్భంగా ఊరేగింపు మార్గాల్లో పారిశుద్ధ్యం, తాగునీటి సౌకర్యం, ప్రత్యేక మరమ్మతులు, విద్యుత్ దీపాలు, నిరంతర విద్యుత్తు సరఫరా, వైద్య శిబిరాలు, అగ్నిమాపక భద్రత చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను చేయాలని అన్నారు. మున్సిపల్, విద్యుత్, ఇతర సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పండుగకు పకడ్బందీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో మతపెద్దలు సూచించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఊరేగింపు కోసం ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డి సి పి వెంకటరమణ, ఆర్డీవోలు షర్మిల, జల కుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు, మొహరం పండుగ నిర్వహణ కమిటీ నాయకులు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# ప్రతి సంక్షేమ పథకం పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ఆకాంక్ష

**-"ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక"సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి**



వార్త సాక్ష్యం జూన్ 24 నిర్మల్ జిల్లా ప్రతినిధి :
ప్రభుత్వం అమలుపరుస్తున్న ప్రతి సంక్షేమ పథకం క్షేత్రస్థాయిలో పేదలందరికీ చేరాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని"ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి అన్నారు.' 'ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక"సమీక్ష ప్రత్యేక అధికారి ఇలంబర్తి, బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా 99 రోజుల ప్రణాళికలో శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించి ఫోటో గ్యాలరీని కలెక్టర్, అధికారులతో కలిసి తిలకించారు. శాఖల వారిగా చేపట్టిన కార్యక్రమాల వివరాలు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... అన్ని శాఖలు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాలు అన్ని శాఖల అధికారులు విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ శాఖల వారీగా సంబంధిత పథకాలు, సంక్షేమ ఫలాలు అన్ని అట్టడుగు వర్గాల ప్రజలకు చేరే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. స్పష్టమైన ప్రణాళికతో ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధికారులకు శు భాకాంక్షలు తెలిపారు. అధికారులు వెల్లడించిన నివేదికలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసు శాఖ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాల వల్ల జిల్లాలో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయన్నారు. ఇన్నోవేటివ్ ఆలోచనలతో అధికారులు ముందుకు సాగాలన్నారు.

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## ప్రజల సమిష్టి భాగస్వామ్యం,అధికారుల కృషితోనే "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"విజయవంతం

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

వార్త సాక్ష్యం జూన్ 24 నిర్మల్ జిల్లా ప్రతినిధి :



ప్రజలు,ప్రజా ప్రతినిధుల సమిష్టి భాగస్వామ్యం, అధికారుల కృషితోనే "ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక"కార్యక్రమం జిల్లాలో విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు.ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పారిశుద్ధ్య కార్యక్రమాలు, గ్రామ, వార్డు సభలు, పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, అరైవ్ అలైవ్ కార్యక్రమం, రైతు, మహిళా శిశు సంక్షేమ,విద్యా ఆరోగ్య, సంస్కృతిక,పర్యావరణ వారోత్సవాల పేరిట విస్తృత కార్యక్రమాలు చేపట్టామన్నారు. గ్రామ, వార్డు సభలు నిర్వహించి అధికారులంతా ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించినట్లు వివరించారు. దీర్ఘ కాలికంగా పెండింగ్లో ఉన్న అంశాలను పరిష్కరించినట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పంటల దిగుబడి అధికంగా వచ్చిందని, అధికారుల సమన్వయంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని పంటలను కొనుగోలు చేశామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం నిల్వ ఉంచేందుకు అవసరమైన గోదాములను నిర్మిస్తామని చెప్పారు. రెవెన్యూ కు సంబంధించిన అంశాలన్నీ తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటు న్నామన్నారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు కలెక్టర్ లు బి. వెంకటేశ్వర్లు,కిషోర్ కుమార్, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించిన

**-ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**-రెండు ఎల్ ఓసీ చెక్కుల ద్వారా రూ.5.25 లక్షల ఆర్థిక సహాయం అందజేత..**

వార్త సాక్ష్యం జూన్ 24 ఖమ్మం





అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిని సందర్శించి అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శి ంచారు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అత్యవసర శస్త్రచికిత్స అవసర మైన అన్నపురెడ్డి పల్లిమండల కేంద్రానికి చెందిన పెంకే మోహన్ కి రూ.2,75,000/- విలువైన ఎల్ ఓసీ చెక్కును అందజేశారు అలాగే ములకలపల్లి మండలం మధారం పంచాయతీ మంగపేట గ్రామానికి చెందిన కుంజా వెంకటేశ్వర్లు కి రూ.2,50,000/- విలువైన ఎల్ ఓసీ చెక్కును నేరుగా ఆసుపత్రిలో అందించి ఆర్థిక భరోసా కల్పించారు.

## రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలి

వార్త సాక్ష్యం జూన్ 24 ఖమ్మం

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ గారు ములకలపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం నాడు తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, అక్కడ ఉన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారిగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి పాఠశాలల్లో, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులను, ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు. గంజాయి హాట్ స్పాట్ లను గుర్తించి వాటిపై ప్రత్యేక నిఘా ఉంచాలి అని తెలిపారు. గంజాయి వంటి మత్తుపదార్థాలు అక్రమ రవాణా చేసిన, వినియోగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తా అని తెలిపారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ తో పాటు అధికారులు మరియు సిబ్బంది మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ ఆర్. సతీష్ కుమార్,సీఐ సతీష్, ఎస్సై మధు ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి

**-అన్ని రాజకీయ పార్టీల సహకారం అందించాలి**

**-ఎస్ఐఆర్ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఆదర్శంగా నిలవాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత**

వార్త సాక్ష్యం జూన్ 24జగిత్యాల:



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్ లత కోరారు. సర్ కార్యక్రమం అమలులో జగిత్యాల జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేసి నింపిన ఎన్యుమరేషన్ ఫారాలు తిరిగి సేకరిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు. జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురిం చనున్నట్లు వెల్లడించారు. బీఎల్‌వోలు ఇంటింటి సర్వే సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్‌వో సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. బి ఎల్ వో లు బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై శిక్షణ కల్పించారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిసు న్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎన్ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం-8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం-6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమంపై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి ఆర్డీవోలు మధుసూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ లు, రాజకీయ పార్టీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ కార్యక్రమం విజయవంతానికి రాజకీయ పార్టీలు సహకరించాలి





**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**-రానున్న 30 రోజుల్లో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల సేకరణ..**

**-బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేయాలి..**

**-రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కీలక సూచనలు చేసిన జిల్లా కలెక్టర్..**

వార్త సాక్ష్యం జూన్ 24 ఖమ్మం

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కోరారు.కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ కార్యక్రమంలో రానున్న 30 రోజులలో ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారాలు అందజేసి, వాటిని తిరిగి స్వీకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల్లో టామ్ టామ్ నిర్వహించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్లు ఇంటి వద్ద అందుబాటులో ఉండి తమ వివరాలను సక్రమంగా అందించాలని కోరారు. అన్‌మ్యాప్డ్ ఓటర్లు నిర్దేశించిన 11 ధృవ పత్రాల్లో ఏదో ఒకటి సమర్పించాలని తెలిపారు. జిల్లాలో గుర్తించిన ఎక్కువ శాతం అనామలీలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. అవసరమైన పత్రాలు సమర్పించిన వారికి తక్కువ సమయంలోనే దరఖాస్తుల పరిష్కారం చేయనున్నట్లు అన్నారు. రాజకీయ పార్టీలు తమ బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ) వివరాలను వెంటనే అందజేయాలని సూచించారు. ప్రతి అర్హమైన ఓటరు ఓటు హక్కు కొనసాగేందుకు రాజకీయ పార్టీలు ఎన్నికల యంత్రాంగానికి సహకరించాలని కోరారు. ప్రతి బీఎల్ఏ తమ రాజకీయ పార్టీ జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ముసాయిదా ఓటరు జాబితాలో ఎవరి పేరు లేకపోయినా తప్పనిసరిగా అభ్యంతరం నమోదు చేయాలని, అభ్యంతరం నమోదు చేయకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమం కోసం జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ప్రజల సహకారం అత్యంత అవసరమని అన్నారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేసి సమస్యలు, సందేహాలను వెంటనే ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అవసరమైన చోట్ల బీఎల్‌వోలకు సహాయక సిబ్బందిని కూడా నియమించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిటి అన్సారీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిజెపి పార్టీ ప్రతినిధులు వి. రాజేష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధులు బెల్లం వేణుగోపాల్, బి. జసవంత్, లింగనబోయిన సతీష్ బాబు, మంకన రమేష్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. నర్సింహారావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణ ప్రసాద్, సిపిఐ ఎం పార్టీ ప్రతినిధులు ఎస్. నవీన్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంజనాపురం గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**-ఆయిల్ పామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం..**

**-లాభదాయక పంటల వైపు రైతులు మళ్లాలి ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలి..**

**-ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ద్వారా జిల్లా రైతాంగానికి మేలు జరుగుతుంది..**

**-అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

వార్త సాక్ష్యం జూన్ 24 ఖమ్మం



జిల్లాలో రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని, అందులో భాగంగా అంజనాపురంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం వైరా నియోజకవర్గం కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్మాణంలో ఉన్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ నిర్మాణం, మౌలిక వసతులు, నిర్మాణ పనులు, యంత్రాల ఏర్పాట్లపై సంబంధిత ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో విశేష అనుభవం కలిగిన గోద్రెజ్ సంస్థ ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం రైతాంగానికి ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఫ్యాక్టరీతో పాటు ఆధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారని తెలిపారు. దీంతో రైతులు ఆయిల్ పామ్ సాగుకు సంబంధించిన సాంకేతిక అంశాలు, సందేహాలు, సమస్యలకు నిపుణుల సలహాలు పొందే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రస్తుత వ్యవసాయ పరిస్థితుల్లో వాతావరణ మార్పులు, అకాల వర్షాలు, ఎండల తీవ్రత వంటి సవాళ్లను తట్టుకుని నిలబడగలిగే పంటల్లో ఆయిల్ పామ్ ముఖ్యమైందని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ తోటలలో ప్రారంభ మూడు సంవత్సరాల వరకు మిర్చి, మొక్కజొన్న, వరి వంటి అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని వివరించారు. సాంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా మార్కెట్‌లో స్థిరమైన డిమాండ్ కలిగిన లాభదాయక పంటల వైపు రైతులు దృష్టి సారించాలని ఆయన సూచించారు. తక్కువ నిర్వహణ ఖర్చుతో దీర్ఘకాలికంగా మంచి ఆదాయం అందించే పంటగా ఆయిల్ పామ్ నిలుస్తోందని, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం క్రమంగా పెరుగుతోందని తెలిపారు. గోద్రెజ్ ఫ్యాక్టరీ పూర్తిస్థాయిలో ప్రారంభమైతే రైతులు పండించిన ఆయిల్ పామ్ గెలలను సమీపంలోనే విక్రయించే అవకాశం లభిస్తుందని, రవాణా వ్యయాలు తగ్గడంతో పాటు రైతులకు మరింత లాభం చేకూరుతుందని చెప్పారు. ఫ్యాక్టరీ వద్దకు అవసరమైన రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్, ఇతర మౌలిక సదుపాయాలు సకాలంలో అందుబాటులోకి వచ్చేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతుందని తెలిపారు. గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ జిల్లాలో వ్యవసాయ ఆధారిత పారిశ్రామికాభివృద్ధికి నాంది పలుకుతుందని, జిల్లా రైతాంగానికి ఉపాధి, ఆదాయ వృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా జిల్లా పరిపాలన తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట కొణిజర్ల తహసీల్దార్ అరుణ, ప్రాజెక్ట్ డీజీఎం, గ్రామ సర్పంచ్, సంబంధిత శాఖల అధికారులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఐదేళ్లలో రూ.40,000 కోట్ల పెట్టుబడి: టాటా మోటార్స్ పీవీ




న్యూఢిల్లీ:

భారత ఆటోమొబైల్ రంగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికిల్స్ లిమిటెడ్ (టీఎంపీవీ) భారీ పెట్టుబడి ప్రణాళికను ప్రకటించింది. ఇందులో భాగంగా వ చ్చే ఐదేళ్లలో రూ.40,000 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ ఎండీ, సీఈఓ శైలేష్ చంద్ర వెల్లడించారు. అంతే కాకుండా ప్యాసింజర్ వెహికల్ మార్కెట్లో 20 శాతం వాటాను చేజిక్కించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాటు 6 కొత్త మోడళ్లను మార్కెట్లోకి విడుదల చేయాలని ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం కంపెనీ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 9 లక్షల యూనిట్లుగా ఉంది. దీనికి మరో 4 లక్షల యూనిట్లను జోడించడంతో రెండు మూడేళ్లలో వార్షిక ఉత్పత్తి సామర్థ్యాన్ని 13 లక్షల యూనిట్లకు చేర్చాలని టాటా మోటార్స్ పీవీ భావిస్తోంది.

## బీఎస్ఎన్ఎల్ సీఎండీ పోస్టు-తొలిసారిగా ప్రైవేటు రంగానికి అవకాశం

ప్రభుత్వ రంగ టెలికాం దిగ్గజం భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ (సీఎండీ) పదవి భర్తీకి కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. విశేషమేమిటంటే, ఈసారి ప్రైవేట్ రంగ నిపుణులకు కూడా ఈ పదవికి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తూ టెలికాం శాఖ (డీఓటీ) నిర్ణయం తీసుకుంది. దాదాపు రెండేళ్లుగా పూర్తిస్థాయి అధిపతి లేకుండా కొనసాగుతున్న బీఎస్ఎన్ఎల్‌కు ఇది అత్యంత కీలక నియామకం. పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ సెలక్షన్ బోర్డ్ (పీఈఎస్‌బీ) ఛైర్మన్ నేతృత్వంలోని సెర్చ్-కమ్-సెలక్షన్ కమిటీ (ఎస్‌సీఎస్‌సీ) ఈ నియామక ప్రక్రియను పర్యవేక్షించనుంది. ఆసక్తిగల అభ్యర్థులు జూలై 22 సాయంత్రం 3 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ పదవికి వేతన స్కేలు నెలకు రూ. 80,000 నుంచి రూ. 1,25,000 వరకు నిర్ణయించారు. ప్రస్తుతం టెలికాం శాఖ ఉన్నతాధికారి రాబర్ట్ జె. రవి అదనపు బాధ్యతలతో సీఎండీగా కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలాన్ని 2026 అక్టోబర్ వరకు పొడిగించారు. ఈ పదవికి దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 45 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలి. ఇంజనీరింగ్, సీఏ, కాస్ట్ అకౌంటెన్సీ లేదా మేనేజ్‌మెంట్ విభాగాల్లో విద్యార్హతలు కలిగి ఉండటం తప్పనిసరి. ప్రైవేట్ రంగ అభ్యర్థులైతే, గత మూడేళ్లుగా సగటున రూ. 2,000 కోట్ల వార్షిక టర్నోవర్ ఉన్న సంస్థలో బోర్డు స్థాయి హోదాలో పనిచేసిన అనుభవం ఉండాలి. గతంలో 2025 నాటికి ఈ పదవిని భర్తీ చేయాలని ప్రయత్నిం చినప్పటికీ, తగిన అభ్యర్థి లభించకపోవడంతో ఈసారి విస్తృత స్థాయిలో నోటిఫికేషన్ జారీ చేశారు. ప్రైవేట్ టెలికాం సంస్థల నుంచి తీవ్ర పోటీ ఎదుర్కొంటున్న బీఎస్ఎన్ఎల్, ప్రస్తుతం ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటోంది. 2026 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నికర నష్టం రూ. 4,738 కోట్లుగా నమోదైంది. ఈ నేపథ్యంలో 4జీ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం, 5జీ సన్నద్ధత, సంస్థను ఆర్థిక పునరుద్ధరణ పథంలో నడిపించడం వంటి కీలక బాధ్యతలు కొత్త సీఎండీపై ఉండనున్నాయి.

## 140 కోట్ల బ్యారెళ్ల నిల్వలున్నా తప్పని తిప్పలు.. చైనా ఇంధన భద్రతకు హెచ్చరికగా హార్మూజ్ సంక్షోభం!



అమెరికా-ఇరాన్ మధ్య కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం.. ప్రపంచంలోనే అత్యధికంగా ముడి చమురును దిగుమతి చేసుకునే చైనాకు పెద్ద ఊరటనిచ్చింది. ఈ ఒప్పందంలో భాగంగా హార్మూజ్ జలసంధిని తిరిగి తెరవడం, తదుపరి చర్చల కోసం 60 రోజుల గడువు ఇవ్వడం వల్ల చైనాకు ఇంధన సరఫరా ఇబ్బందులు తాత్కాలికంగా తొలిగాయి. అయినప్పటికీ, ఈ అంతర్జాతీయ వివాదం వల్ల చైనా ఆర్థిక వ్యవస్థ భారీ ముప్పును ఎదుర్కుంటోందని, ఈ యుద్ధం కారణంగా డ్రాగన్ కంట్రీ ఆర్థికంగా నష్టపోయిన దేశాల జాబితాలోకి జారుకుంటోందని అంతర్జాతీయ విశ్లేషకులు చెబుతున్నారు. యుద్ధం కారణంగా హార్మూజ్ జలసంధి మూసివేత వల్ల చమురు, ద్రవీకృత సహజ వాయువు (ఎన్ఎన్‌జీ) రవాణా పూర్తిగా స్తంభించింది. చైనా వార్షిక ముడి చమురు దిగుమతుల్లో, ఇంధన సరఫరాలో దాదాపు సగం వాటా ఈ ఇరుకైన జలమార్గం గుండానే సాగుతుంది. చైనా తన వ్యూహాత్మక నిల్వలను ఉపయోగించి స్వల్పకాలిక నష్టాలను తగ్గించుకున్నప్పటికీ, ఉత్పాదక రంగంపై ఆధారపడే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకు ఈ ఉద్రిక్తతలు పెద్ద సవాలుగా మారాయి. చైనా తన ముడి చమురులో దాదాపు 50 శాతాన్ని హార్మూజ్ జలసంధి ద్వారానే దిగుమతి చేసుకుంటుంది. దీని మూసివేత వల్ల చైనాలోని రవాణా, పెట్రోకెమికల్స్, మ్యాను ఫ్యాక్చరింగ్, ఎగుమతి రంగాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఇంధన ధరల పెరుగుదల వల్ల అంతర్జాతీయ మార్కెట్లో చైనా వస్తువులకు డిమాండ్ తగ్గింది. ఇప్పటికే దేశీయంగా వినియోగదారుల నమ్మకం తగ్గడం, రియల్ ఎస్టేట్ రంగంలో సమస్యలు ఎదుర్కొంటున్న చైనాకు ఈ అంతర్జాతీయ ఉద్రిక్తతలు అదనపు భారంగా మారాయి.అయితే, ఈ సంక్షోభాన్ని చైనా కొంతవరకు తట్టుకోగలిగింది. చైనా వద్ద దాదాపు 1.2 నుండి 1.4 బిలియన్ బ్యారెళ్ల వ్యూహాత్మక చమురు నిల్వలు ఉన్నాయి. ఇవి ఆ దేశానికి నాలుగు నెలల పాటు సరిపోతాయి. వీటితో పాటు రష్యా నుండి చమురు దిగుమతులను పెంచడం, దేశీయ బొగ్గు నిల్వలు, పునరుత్పాదక ఇంధనంపై ఆధారపడటం వల్ల చైనా తక్షణ ప్రమాదం నుండి బయటపడింది.

## టీమిండియా యువ హిట్టర్ వైభవ్ పై కపిల్ ఆసక్తికర వ్యాఖ్యలు

స్పోర్ట్స్ డెస్క్:

భారత క్రికెట్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ప్రతిభపై లెజెండరీ క్రికెటర్ కపిల్ దేవ్ ప్రశంసల వర్షం కురిపించారు. అయితే, వైభవ్‌కు అసలైన సవాలు ముందుందని ఆయన అభిప్రాయపడ్డారు. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ 16 ఏళ్ల వయసులో అంతర్జాతీయ అరంగేట్రం చేసి సంచలనం సృష్టించాడు. దాదాపు 37 ఏళ్ల తర్వాత ఇప్పుడు సచిన్ కంటే తక్కువ వయసులోనే టీమిండియా తరఫున ఆడేందుకు సిద్ధమయ్యాడు వైభవ్.ఈ నేపథ్యంలో ఓ జాతీయ మీడియాతో కపిల్ దేవ్ మాట్లాడుతూ.. 'వైభవ్ అసాధారణ ప్రతిభ కలిగిన ఆటగాడు. ప్రస్తుతం అతడిది చాలా చిన్న వయసు. 20 నుంచి 22 ఏళ్ల వయసుకు చేరుకున్నాకే అతడి అసలైన ప్రతిభను మనం అంచనా వేయగలం. 20 ఏళ్ల తర్వాతనే అతడి ఆటను జడ్జ్ చేద్దాం. 16 ఏళ్ల వయసులో సచిన్ ఎలా ఉన్నాడో, వైభవ్ కూడా అలాగే కనిపిస్తున్నాడు. కానీ, సచిన్‌లా సుదీర్ఘ కాలం పాటు ఆడగలడా? అనేది కాలమే నిర్ణయించాలి. అతడు ప్రయాణించాల్సిన దూరం ఇంకా చాలా ఉంది' అని కపిల్ దేవ్ పేర్కొన్నారు. ఇటీవల శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లో తొలి నాలుగు మ్యాచుల్లో కాస్త ఫామ్ కోల్పోయిన వైభవ్.. ఫైనల్లో మాత్రం 94 పరుగుల సుడిగాలి ఇన్నింగ్స్‌తో సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఐపీఎల్ 2026, ఇటీవల



జరిగిన ట్రై సిరీస్ లో అద్భుత ప్రదర్శనతో ఐర్లాండ్, ఇంగ్లండ్ సిరీస్‌ల కోసం భారత టీ20 జట్టులో చోటు దక్కించు కున్నాడు. శుక్రవారం జరగబోయే మ్యాచ్‌తో వైభవ్ అరంగేట్రం చేసేందుకు రెడీ అయ్యాడు. ఈ సందర్భంగా వైభవ్‌తో పాటు భారత జట్టు మొత్తానికి కపిల్ దేవ్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## ఐసీసీ ర్యాంకింగ్స్: రెండో స్థానానికి దూసుకెళ్లిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్

స్పోర్ట్స్ డెస్క్:


ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ దుమ్మురేపాడు. అఫ్గానిస్థాన్‌తో ఇటీవల ముగిసిన మూడు మ్యాచుల వన్డే సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన గిల్ బ్యాటింగ్ విభాగంలో ఏకంగా మూడు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. ఈ సిరీస్‌లోని తొలి రెండు వన్డేల్లో గిల్ 84, 154 పరుగులతో వీరోచిత ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో ప్రస్తుతం నంబర్ 1 స్థానంలో ఉన్న న్యూజిలాండ్ స్టార్ డారిల్ మిచెల్ కంటే గిల్ కేవలం 24 రేటింగ్ పాయింట్ల వెనుకంజలో ఉన్నాడు. మరోవైపు, తొడకండరాల గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరమైన విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో ర్యాంకుకు పడిపోగా.. రోహిత్ శర్మ నాలుగో స్థానంలోనే కొనసాగుతున్నాడు. టీమిండియా పాకెట్ డైనమైట్ ఇషాన్ కిషన్ 21 స్థానాలు దూసుకెళ్లి 43వ ర్యాంకు సాధించగా, శ్రేయస్ అయ్యర్ 14వ స్థానానికి చేరాడు. కేఎల్ రాహుల్ రెండు స్థానాలు కోల్పోయి 11వ స్థానానికి పరిమితమయ్యాడు. బౌలింగ్ విభాగంలోనూ టీమిండియా యువ బౌలర్లు సైతం సత్తాచాటారు. పేసర్ అర్ష్‌దీప్ సింగ్ 16 స్థానాలు మెరుగుపరుచుకుని 22వ ర్యాంకుకు చేరగా, ప్రసిద్ధ్ కృష్ణ ఏకంగా 34 స్థానాలు ఎగబాకి 58వ ర్యాంకును దక్కించుకున్నాడు. ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ 71వ స్థానంలో నిలిచాడు.మరోవైపు టెస్ట్ బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో న్యూజిలాండ్ ఫాస్ట్ బౌలర్ మ్యాట్ హెన్రీ సరికొత్త రికార్డు సృష్టించాడు. ఇంగ్లండ్‌తో




జరిగిన రెండో టెస్టులో 11 వికెట్లతో చెలరేగి కివీస్ 253 పరుగుల భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో హెన్రీ టెస్టుల్లో నంబర్ 1 బౌలర్‌గా అవతరించాడు. ప్రస్తుతం ఆయన టీమిండియా స్పీడ్‌స్టర్ జస్ప్రీత్ బుమ్రాతో కలిసి సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నాడు. కివీస్ క్రికెట్ చరిత్రలో జాక్ కౌవీ, రిచర్డ్ హాడ్లీల తర్వాత 36 ఏళ్లకు టెస్టుల్లో నంబర్ వన్ ర్యాంకు సాధించిన మూడో ఫాస్ట్ బౌలర్‌గా 34 ఏళ్ల మ్యాట్ హెన్రీ అరుదైన ఘనత సాధించాడు.

# స్పోర్ట్స్

## పాకిస్థాన్ మాజీ క్రికెటర్ షోయబ్ అక్తర్ ఇంట విషాదం




పాకిస్థాన్ దిగ్గజ క్రికెటర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన పెద్దన్నయ్య షాహిద్ అక్తర్ కన్నుమూశారు. ఈ విషయాన్ని అక్తర్ స్వయంగా తన సోషల్ మీడియా ఖాతా ద్వారా అభిమానులతో పంచుకున్నాడు. స్థానిక మీడియా కథనం ప్రకారం.. షాహిద్ అక్తర్ మంగళవారం అర్ధరాత్రి సమయంలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది.నా ప్రియమైన సోదరుడు షాహిద్ అక్తర్ అల్లా చెంతకు చేరారు. అతడి మృతిపై నేను ఎంతగానో విచారిస్తున్నాను' అంటూ అక్తర్ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. మరోవైపు పాకిస్థాన్ మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించాడు. హెచ్-8 స్మశానవాటికలో అంత్యక్రియల ప్రార్థనలు జరుగుతాయని, షాహిద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించాలని అతడు ఫేస్‌బుక్ ద్వారా కోరాడు. అయితే షాహిద్ అక్తర్ మరణానికి గల కారణాలు మాత్రం ఇంకా వెల్లడి కాలేదు. దాదాపు ఐదేళ్ల క్రితం అంటే 2021లో అక్తర్ తన మాతృమూర్తి కోల్పోయాడు. ఆ సమయంలో అక్తర్‌కు షాహిద్ అక్తర్ అండగా ఉన్నాడు. ఇప్పుడు ఆ అన్నయ్యను కూడా కోల్పోవడంతో అక్తర్ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. ఈ వార్త తెలిసిన వెంటనే పలువురు మాజీ పాక్ క్రికెటర్లు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడా అభిమానులు సోషల్ మీడియా ద్వారా అక్తర్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నారు. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత అక్తర్ క్రీడా విశ్లేషకుడిగా రాణిస్తున్నాడు. ఇటీవల ముగిసిన 2026 టీ20 ప్రపంచకప్‌లో కూడా ఆయన పాక్ మీడియా ఛానళ్లలో నిపుణుడిగా వ్యవహరించాడు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
గురువారం 25 జూన్, 2026

# ఒక యూట్యూబర్ తీసిన సినిమాకు భారత్‌లో వసూళ్ల వర్షం!

-భారత్‌లో సంచలనం సృష్టిస్తున్న హాలీవుడ్ హారర్ చిత్రం 'అబ్సెషన్'
-కేవలం రూ. 7.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రం
-భారత్ లో రూ. 79 కోట్లకు పైగా వసూళ్లు
-ఈ ఏడాది ఇండియాలో అతిపెద్ద హాలీవుడ హిట్‌గా నిలిచిన సినిమా
-భారత్‌లో వచ్చిన స్పందన చూసి షాక్ అయ్యానన్న 26 ఏళ్ల దర్శకుడు

హాలీవుడ్‌లో ఓ చిన్న హారర్ సినిమా బాక్సాఫీస్ వద్ద పెను సంచలనం సృష్టిస్తోంది. 26 ఏళ్ల కర్రీ బార్కర్ దర్శకత్వం వహించిన 'అబ్సెషన్' చిత్రం భారత్‌లో ఊహించని విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ఇప్పటివరకు మన దేశంలో రూ. 79 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, 2026లో అతిపెద్ద హాలీవుడ్ హిట్‌గా నిలిచింది. కేవలం రూ. 7.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, భారీ అంచనాలతో విడుదలైన 'ప్రాజెక్ట్ హెయిల్ మేరీ' (రూ. 75 కోట్లు) వసూళ్లను అధిగమించడం విశేషం. భారత్‌లో అత్యధిక వసూళు సాధించిన హాలీవుడ్ చిత్రాల జాబితాలో 'అబ్సెషన్' ప్రస్తుతం 28వ స్థానంలో ఉంది. మరో కోటి రూపాయలు వసూలు చేస్తే 'అవెంజర్స్: ఏజ్ ఆఫ్ అల్ట్రాన్' (రూ. 80 కోట్లు) రికార్డును కూడా దాటేస్తుంది. ఒకప్పుడు యూట్యూబర్‌గా ఉండి, దర్శకుడిగా మారిన 26 ఏళ్ల కర్రీ బార్కర్ ఈ విజయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా భారత్‌లో తన సినిమాకు ఈ స్థాయిలో ఆదరణ లభిస్తుందని తాను ఊహించలేదని అన్నారు. ప్రేక్షకులు సినిమాలోని సన్నివేశాలను రీక్రియేట్ చేస్తూ కామెడీ వీడియోలు చేయడం, ఫ్యాన్ ఆర్ట్ గీయడం వంటివి చూసి షాక్‌కు గురయ్యానని తెలిపారు. ఈ విజయం అల్గారిథమ్‌ల కంటే ఫిలిం మేకర్స్ పై నమ్మకం పెంచడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు బార్కర్ పేర్కొన్నారు. యువ దర్శకులు మంచి కాంట్రాక్టులు, క్రియేటివ్ కంట్రోల్ సాధించుకోవాలని సూచించారు. కాగా, ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 334 మిలియన్ డాలర్లకు పైగా వసూలు చేసి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరిచింది.



## రజనీకాంత్ కొత్త చిత్రం 'ధర్మన్' టైటిల్ ప్రకటించిన కమల్ హాసన్




సూపర్ స్టార్ రజనీకాంత్, లోకనాయకుడు కమల్ హాసన్ కలయికలో వస్తున్న సినిమాకు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చేసింది. ఇప్పటివరకు 'తలైవా 173'గా ప్రచారంలో ఉన్న ఈ చిత్రానికి 'ధర్మన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. కమల్ హాసన్‌కు చెందిన రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన టైటిల్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆపరేషన్ థియేటర్‌లో రజనీకాంత్, చేతిలో సర్జికల్ బ్లేడ్‌తో నిల్చొని ఉండగా. ఆయన కాలు కింద ఒక రౌడీ పడి ఉన్నట్టుగా ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. దీంతో ఈ సినిమాలో రజనీ డాక్టర్‌గా కనిపించబోతున్నారనే ప్రచారానికి బలం చేకూరింది. టైటిల్ పోస్టర్‌ను షేర్ చేస్తూ కమల్ హాసన్ 'ధర్మమే వెల్లుమ్!' (ధర్మమే గెలుస్తుంది) అని ట్వీట్ చేశారు.వాస్తవానికి ఈ ప్రాజెక్ట్‌కు మొదట దర్శకుడిగా సుందర్ సిని ప్రకటించారు. కానీ, ఆయన తప్పుకోవడంతో ఆ తర్వాత సిబి చక్రవర్తి పేరు తెరపైకి వచ్చింది. అయితే, అనూహ్యంగా ఆయన కూడా ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు.

## అభిమాని పులి సీత 11 ఏళ్ల కల.. నెరవేర్చిన చిరంజీవి




సోషల్ మీడియా రీల్స్‌తో గుర్తింపు తెచ్చుకున్న నటి పులి సీత చిరకాల స్వప్నం నెరవేరింది. తన అభిమాన కథానాయకుడు, మెగాస్టార్ చిరంజీవిని కలవాలన్న ఆమె 11 ఏళ్ల నిరీక్షణకు తెరపడింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చిరంజీవిని కలవడంపై ఆమె భావోద్వేగంతో మాట్లాడిన వీడియో వైరల్ కావడంతో స్వయంగా చిరంజీవే ఆమెను తన నివాసానికి ఆహ్వానించి ఆత్మీయంగా పలకరించారు. ఈ ఘటన మెగాస్టార్ గొప్ప మనసుకు నిదర్శనమని అభిమానులు ప్రశంసిస్తున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పులి సీత మాట్లాడుతూ.. "తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం దొరుకుతుందేమో కానీ, చిరంజీవి గారిని కలవడం అంత సులభం కాదు" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. సినీ పరిశ్రమకు వచ్చి పదకొండేళ్లు గడిచినా తన ఆరాధ్య దైవాన్ని కలిసే అవకాశం రాలేదని, ఆయన వద్ద ఉన్నవారు తనకు సహకరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విస్తృతంగా వ్యాపించి, చిరంజీవి దృష్టికి వెళ్లాయి. అభిమాని ఆవేదనను గమనించిన చిరంజీవి వెంటనే స్పందించారు. తన బృందంతో పులి సీతను సంప్రదించి, నిన్న తన ఇంటికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఊహించని ఈ పిలుపుతో ఉబ్బితబ్బిబ్బయిన పులి సీత, మెగాస్టార్ నివాసానికి వెళ్లి ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా చిరంజీవికి ఆయన ఆరాధ్య దైవమైన ఆంజనేయస్వామి చిత్రపటంతో కూడిన ప్రత్యేక ఫొటో ఫ్రేమ్‌ను బహుమతిగా అందించారు. ఆ కానుకను స్వీకరించిన చిరంజీవి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. "గిఫ్ట్ విలువ దాని ధరలో ఉండదు. దాన్ని ఇచ్చే వ్యక్తి ప్రేమ, అభిమానంలో ఉంటుంది. నాకు అత్యంత ఇష్టమైన హనుమంతుడి చిత్రాన్ని ఇవ్వడం చాలా ప్రత్యేకంగా అనిపించింది. ఇది నా హృదయానికి ఎంతో దగ్గరైన కానుక" అని ఆయన పులి సీతను అభినందించారు.

# 'వారణాసి' సెట్స్ పై ఎంఎంఏ ఫైటర్ తో రాజమౌళి ఎవరీ యోగేశ్ జాదవ్?

-రాజమౌళి-మహేష్ బాబు సినిమా సెట్స్‌లో కొత్త వ్యక్తి
-ప్రొఫెషనల్ ఎంఎంఏ ఫైటర్ యోగేశ్ జాదవ్‌తో జక్కన్న
-భారీ యాక్షన్ సన్నివేశాల కోసమే ఈ ఎంపిక
-'వారణాసి' పేరుతో తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ చిత్రం
-సెట్స్ నుంచి వీరిద్దరి ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్



దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్ లో వస్తున్న వరల్డ్ అడ్వెంచర్ యాక్షన్ మూవీ వారణాసి. తాజాగా ఈ సినిమా గురించి మరో ఆసక్తికరమైన అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ సినిమా సెట్స్ నుంచి కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఫొటోలలో రాజమౌళి పక్కన 6.5 అడుగులకు పైగా ఎత్తుతో ఉన్న ఓ భారీ కాయుడు కనిపించడం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. అతడి కంటే ఎత్తుగా కనిపించేందుకు సరదగా రాజమౌళి కుర్చీ ఎక్కి నిలబడడం ఈ ఫొటోల్లో చూడొచ్చు. ఇంతకీ ఆ ఫొటోల్లో జక్కన్నతో ఉన్న వ్యక్తి మరెవరో కాదు, భారత్‌కు చెందిన ప్రొఫెషనల్ ఎంఎంఏ (మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్) ఫైటర్ యోగేశ్ జాదవ్. క్రీడా వర్గాల్లో 'ది జెంటిల్ జెయింట్'గా పేరుపొందిన యోగేశ్, బిగ్ బాస్ మరాఠీ వంటి రియాలిటీ షోల ద్వారా కూడా సుపరిచితుడే. మహేశ్ బాబుతో తెరకెక్కిస్తున్న ఈ భారీ యాక్షన్-అడ్వెంచర్ చిత్రంలో కీలకమైన యాక్షన్ సన్నివేశాల కోసం రాజమౌళి అతడిని ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. 'వారణాసి' సినిమా కోసం కాశీ నగరాన్ని తలపించేలా భారీ సెట్స్‌ను నిర్మించారు. ఈ సెట్స్‌లోనే రాజమౌళి, యోగేశ్ జాదవ్‌తో చర్చిస్తున్న ఫోటోలు ఇప్పుడు వైరల్ అయ్యాయి. సినిమాలో అత్యంత శక్తివంతమైన, హై-ఆక్టేన్ ఫైట్ సన్నివేశాలను డిజైన్ చేయడంలో యోగేశ్ పాలుపంచుకుంటున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని 2027 ఏప్రిల్ నాటికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని చిత్రబృందం లక్ష్యంగా పెట్టుకుంది.

# 'పుత్రోత్సాహం' అంటే ఇదే.. తండ్రిగా గర్వపడుతున్నా: రామ్ చరణ్ పై చిరంజీవి భావోద్వేగ ట్వీట్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కుమారుడు రామ్ చరణ్‌ను 'న్యూ ఏజ్ మెగాస్టార్' అని సంబోధించడంపై మెగాస్టార్ చిరంజీవి ఆనందంతో ఉప్పొంగిపోయారు. ఒక తండ్రిగా గర్వపడుతున్నానంటూ సోషల్ మీడియా వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సుమతీ శతకంలోని ఓ పద్యాన్ని ఆయన ఉటంకించారు. 'పుత్రోత్సాహము తండ్రికి పుత్రుడు జన్మించినపుడే పుట్టదు, జనులా పుత్రుని గనుగొని పొగడగా, పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ' అనే పద్యాన్ని పోస్ట్ చేస్తూ.. కొడుకు పుట్టినప్పుడు కాకుండా, అతని గొప్పతనాన్ని చూసి ప్రజలు మెచ్చుకున్నప్పుడే తండ్రికి నిజమైన ఆనందం కలుగుతుందని చిరంజీవి పేర్కొన్నారు. ఇటీవలే 'పెద్ది' సినిమాతో భారీ విజయాన్ని అందుకున్న రామ్ చరణ్, రిపబ్లిక్ టీవీ నిర్వహించిన ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంలో గెస్ట్‌గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ, రామ్ చరణ్‌ను ప్రశంసించారు. ప్రధాని పాల్గొన్న వేదికపై చరణ్‌కు దక్కిన గౌరవం చూస్తుంటే తండ్రిగా గర్వంగా ఉందని చిరంజీవి తన పోస్ట్‌లో తెలిపారు. తన కృషి, అంకితభావంతో చరణ్ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకోవడం సంతోషంగా ఉందన్నారు. రామ్ చరణ్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.






PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.